నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


బుధవారం 7 ఫిబ్రవరి 2024


## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




వివరాలు 7లో


## తూప్రాన్‌లో... దొంగతనాలు

- ఒకే రాత్రి మెయిన్ రోడ్డుపై నాలుగు షాపుల్లో చోరీలు
- భయాందోళన చెందుతున్న వ్యాపారులు
- , ప్రజలు – పోలీసులకు సవాల్ గా మారిన దొంగలు.





వివరాలు 2లో


## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం..!

ఎనిమిది గంటలు విద్యుత్‌కు అంతరాయం




వివరాలు 2లో


## ప్రాణాలతో చెలగాటమాడుతున్న... క్రషర్ యజమాన్యాలు

- చర్యలు తీసుకోవాలనిజెనికి ఫిర్యాదు..
- సీపీఎం జిల్లా కార్యదర్శి జి. జయరాజ్ డిమాండ్.



కంది సూర్య మేజర్ న్యూస్.. క్రషర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం క్రషర్ల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. కంది మండల పరిధిలోని ఎర్థనూర్ గుట్టల్లో జీఐ ర్యాంక్ క్రషర్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎర్ధనూర్ గ్రామంలో క్రషర్ అక్రమ బ్లాస్టింగ్లో రైతు రమావత్ భీముడు యొక్క కుడిచేతిని కోల్పోయాడని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎర్ధనూర్ గుట్టల్లో జీఐ క్రషర్ యాజమాన్యం ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండానే బ్లాస్టింగ్ నిర్వహించడంతో బలమైన రాయి వేగంగా వచ్చి భీముడి పై పడిందని. దీంతో రమావత్ భీముడు రైతు చేతికి తీవ్ర గాయమైందని అన్నారు . అక్రమ పేలుళ్లుకు పాల్పడుతున్న జీఐ ర్యాంకు క్రషింగ్ కంపెనీని వెంటనే మూసి వేయాలని, కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం అక్కడ ఉన్న క్రషింగ్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రామకృష్ణ, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న దర్శన టికెట్ల... కుంభకోణం..! పాత్ర ఎవరిదీ..?

- వాలంటర్ దగ్గర దొరికిన 850 నెంబర్ గల విఐపి ప్రెస్ పాస్ ఎవరిది...?
- ఒక ప్రముఖ వ్యక్తి నుంచి సాధారణ వ్యక్తికి ఆ పాస్ ఎలా చేరింది...?




వివరాలు 2లో




## అంగన్‌వాడి భవన నిర్మాణాలు వేగవంతం చేయాలి

- సామ్,మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఓల్డ్ ఏజ్ హోమ్ పనులు పూర్తి చేయాలి
- బాలసదనం భవన పనులు ప్రారంభించాలి.

**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో అంగన్వాడి పరిదిలో గల (సామ్,మామ్ ) లోప పోషణతో ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.


వివరాలు 2లో

# మల్లన్న దర్శన టికెట్ల కుంభకోణం..! పాత్ర ఎవరిదీ...?



- వాలంటర్ దగ్గర దొరికిన 850 నెంబర్ గల విఐపి ప్రెస్ పాస్ ఎవరిది...?
- ఒక ప్రముఖ వ్యక్తి నుంచి సాధారణ వ్యక్తికి ఆ పాస్ ఎలా చేరింది...?

*మొదటిపేజీ తరువాయి...*

సిద్దిపేట ప్రతినిధి,మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఉచిత వీవీఐపి పాసుల విక్రయ ఘటన సంచలనం సృష్టిస్తుంది. రోజుకో కొత్త మలుపు తిరుగుతుంది ఈ ఘటన ఆలయంలో దర్శనం టికెట్ల కుంభకోణం చేసిన వారిని వదిలిపెట్టి వాలంటీర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం వెనుక ఆంతర్యం ఎవరికి అంతు చిక్కడం లేదు అస్సలు 850 నెంబర్ గల పాస్ ను అధికారులు ఎవరికీ ఇచ్చారు , వాలంటర్ దగ్గరికి ప్రెస్ పాస్ ఎలా వచ్చింది అన్న విషయం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. 850 నెంబర్ గల పాస్ తీసుకున్న వ్యక్తి ఎవరు అని తేలాల్సి ఉంది. స్వామి వారి దర్శనానికి వచ్చే విఐపిలకు మాత్రమే ఆలయ అధికారులు ఉచితంగా పాసులు జారీ చేస్తారు. ఈ పాసులను జారీ చేసే అధికారం ఆలయ ఈవో లేదా ఏఈఓ లకు మాత్రమే ఉంటుంది. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఫిబ్రవరి 4న మూడవ ఆదివారం కాగా భక్తులు స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో రావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి ఎక్కువ సమయం పడుతున్న నేపథ్యంలో కొందరు భక్తులు వీవీఐపి పాసులు అంటే 500 రూపాయలు విలువ చేసే క్యూ లైన్ లో వెళ్లడానికి మొగ్గు చూపారు. దీన్ని ఆసరాగా చేసుకున్న కొంతమంది వాలంటీర్లు ఈ పాసులను విక్రయాలకు పాల్పడ్డారు. భక్తుల దగ్గర నుంచి ఒక్కో పాస్ కు సుమారు 1000 నుంచి 1500 రూపాయలు తీసుకున్నారు. అయితే ఈ విషయంపై కొందరు భక్తులు ఈవో బాలాజీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఆలయ అధికారులు పాలకమండలి సభ్యులు వీవీఐపి క్యూ లైన్ లో ఆకస్మిక తనిఖీలు చేశారు. అందులో సుమారు 100 పాసులు విక్రయించినట్లు బయటపడ్డాయి. ఈ పాసులపై ఆలయ ఏఈఓ గంగా శ్రీనివాస్ సంతకాలు చేసినట్లు ఉంది. దీంతో ఆలయ ఏఈఓ నే వాటా తీసుకొని వాలంటరీలతో చేతులుకలిపి పాసులు విక్రయిస్తున్నాడా, లేదా 850 నెంబర్ గల పాస్ తీసుకున్న ఆ వ్యక్తి వాలంటరీ తో కుమ్మక్కై ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నాడని ఇటు భక్తులలో అటు స్థానిక ప్రజల్లో అనుమానలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై ఆలయ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం 5 వాలంటరీలను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఆలయంలో అక్రమాలకు పాల్పడ్డ వారిపై ఆలయ అధికారులు పాలకమండలి సభ్యులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోవాలని భక్తులు స్థానికులు కోరుతున్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం..!

### ఎనిమిది గంటలు విద్యుత్‌కు అంతరాయం



*మొదటిపేజీ తరువాయి...*

సంగారెడ్డి. మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని 3 3 వార్డులో రెవెన్యూ కాలనీ కి సంబంధించిన విద్యుత్ సమాచారం. కాలని వాసులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ట్రాన్స్ఫార్మర్ పనులు నిర్వహించారు. నిర్వహించాలంటే ముందస్తు కాలనీవాసులకు సమాచారం ఇచ్చి ఎన్ని గంటలు కరెంటు అంతరాయము ఉంటుందని తెలియజేయాలి.. కానీ ఇష్టానుసారం పనులు నిర్వహించారు. కాలనీవాసుల అనుమతి లేకుండానే రోడ్డుపైన టాన్స్ఫార్మర్ బిగించారు.. ట్రాన్స్ఫార్మర్ మార్పిడి చేయాలంటే చుట్టుపక్కల ఉన్న వారి సమాచారం తీసుకోవాలి. ఎటువంటి సమాచారం లేకుండానే. ట్రాన్స్ఫార్మర్ రోడ్డుపై బిగించారు. ఎలక్ట్రికల్ డిఏ కి ఫోన్ చేయగా ఇది నాకు సమాచారం లేదని తెలిపారు. తెలుసుకుంటానని చెప్పడం ఎంతవరకు సమంజసం అని కాల్ మీా వాసులు వా పోతున్నారు..

# అంగన్‌వాడి భవన నిర్మాణాలు వేగవంతం చేయాలి



### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

*మొదటిపేజీ తరువాయి...*

మంగళ వారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి,మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన ఆయా పనుల పురోగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడి భవనాల నిర్మాణ పురోగతి, ఓల్డ్ ఏజ్ హోమ్ పురోగతి, బాలసదన భవనాలకు సంబంధించిన ఆయా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి పరిధిలో లోప పోషణతో ఉన్న పిల్లలు సాధారణ స్థితికి వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అందుకు సిడిపిఓలు, సూపర్వైజర్లు ,అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అంగన్వాడి భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా అంగన్వాడి సెంటర్ల లో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. సంగారెడ్డి మహిళా ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఓల్డ్ ఏజ్ హోమ్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పనులు నాణ్యతగా చేయించాలని సూచించారు. ఓల్డ్ ఏజ్ హోమ్ కు సంబంధించి అవసరమైన ఫర్నిచర్, బెడ్స్ లాంటివి ఏర్పాటుకు అవసరమైన అంచనా ప్రతిపాదనలు అందజేయాలని సంబంధిత ఈ ఈ కి సూచించారు. నారాయణఖేడ్ బాలసదనంకు సంబంధించిన ప్రతిపాదనలు అందజేయాలని, సంగారెడ్డి బాలసదన భవన నిర్మాణానికి వెంటనే టెండర్స్ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని డి డబ్ల్యు ఓ కు సూచించారు. ప్రీ స్కూల్ విద్యను టైం టేబుల్ మేరకు బోధించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిడబ్ల్యుఓ సంధ్యా రాణి, పంచాయతీరాజ్ శాఖ సంగారెడ్డి, ఆందోల్ ఈ ఈలు, సిడిపిఓలు పాల్గొన్నారు.

# కీచక ఉపాధ్యాయున్ని వెంటనే శిక్షించాలి

### ఏఐపిఎస్‌యూ జిల్లా నాయకులు అప్పాల కృష్ణ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని నంగునూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఫిజిక్స్ టీచర్ తిరుపతిని వెంటనే శిక్షించాలని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా నాయకులు అప్పాల కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సంద్బంగా వారు మాట్లాడుతూ విద్యా బుద్దులు నేర్పి,విద్యార్థులను ఉన్నత స్థాయిలోకి తీసుకురావాల్సిన ఉపాధ్యాయుడే వారిపైన లైంగిక వేదింపులకు పాల్పడటం సిగ్గుచేటని,ఇది ఉపాధ్యాయ వృత్తికే అవమానం అని వారు విమర్శించారు. ఈ విషయంలో ఆ కీచక ఉపాధ్యాయుని మద్దతుదారులు కొంతమంది కలుగజేసుకొని రాజీ కుదిర్చడానికి ప్రయత్నం చేయడం సిగ్గుచేటని, వారి ఇంట్లో ఉన్న ఆడపిల్లల విషయంలో కూడ ఇలాంటి చిల్లర బుద్దులతోనే వ్యవహరిస్తారా అని వారు ప్రశ్నించారు. కావున ఉపాధ్యాయున్ని మరియు అతనికి వత్తాసు పలుకుతూ రాజీలకు ప్రయత్నం చేస్తున్న వారిపై చట్టరీత్య కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ విషయంలో జిల్లా విద్యాధికారి వెంటనే స్పందించి వారికి శిక్ష పడేలా చూడాలని, లేని పక్షంలో ఏ ఐ పి ఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రావణి, ప్రవలిక, రమ్య, పావని,రాజు, శివ,రాకేష్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో ప్రభుత్వ గురుకుల పాఠశాలను సందర్శించారు

### జిల్లా కలెక్టరు రాజర్షి షా.

తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణం లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర), టి ఎస్ ఆర్ పాఠశాల , కళాశాల లను మంగళవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ ,జిల్లా విద్యాధికారి రాధా కిషన్ లతో కలెక్టర్ రాజర్షి షా , సందర్శించారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ పది,ఇంటర్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు, 100% ఉత్తీర్ణత సాధించేందుకు ఇంటి వద్ద తీసుకోవాల్సిన చర్యలు మరియు విద్యార్థుల ప్రిపరేషన్ గురించి సూచనలు చేయడం జరిగింది.

ఈ రెండు నెలల కాలం మంచిగా కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలియజేశారు. విద్యార్థులను టీవీ మాధ్య మాలకు ఫోన్లకు దూరంగా ఉంచాలని వారు సరిగ్గా చదువుకున్నారా లేదా అని పరిశీలించాలని నిరంతరం అధ్యాపకులకు అందుబాటులో ఉండాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలని అధ్యాపకులు ఇచ్చే సూచనలను మంచి ఫలితాలు సాధించాలని, విద్యార్థుల ప్రిపరేషన్-ప్రణాళిక గురించి వారితో ముచ్చటించాడు జరిగింది. విద్యార్థులు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను గ్రాండ్ టెస్ట్ లను సద్వినియోగ పరుచుకోవాల ని, విద్యార్థులను పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలని ,చదువు తప్ప వేరే ఇతర పనులు విద్యార్థులకు చెప్పకుండా ఉండాలని తెలియజేశారు.

# బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఫ్లెక్సీ దహనం

మేజర్ న్యూస్,నంగునూర్:- చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులు బాల్క సుమన్ సోమవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన ఆరోపణలకు అనుసరించిన తీరుకు నిరసనగా మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రావ్ చౌరస్తాలో బాల్క సుమన్ ఫ్లెక్సీ దహనం చేశారు, ఈ సందర్భంగా టి పి సి సి సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకముందే బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని అయన అన్నారు .వారు ఈ విధంగానే చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని బిఆర్ఎస్ నాయకులకు హెచ్చరించారు, ఇప్పటికైనా ప్రజా తీర్పుకు శిరసా వహించి ఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రవర్తించాలని అన్నారు, ఈ



కార్యక్రమంలో చెలికాని యాదగిరి, గోనెపల్లి శివ,అనరాజు నాగరాజు, బాగు శ్రీకాంత్, జంగిటి శ్రీనివాస్, దాసరి కిషన్,రాగుల కనకయ్య, తుపాకుల శ్రీనివాస్, ఎక్కరాజు, సంపత్, శేఖర్ రెడ్డి,రవి,రంగ రెడ్డి,నర్సింలు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శేషారెడ్డి జన్మదిన వేడుకలు

శేషారెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జిన్నారం మాజీ జెడ్పీటీసి సభ్యుడు కోలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ వార్డు సభ్యులు శేషారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొలన్ రవిందర్ రెడ్డి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విజయ్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, గిరి, టీచర్ శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ విద్యార్థులకు యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి






నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం మైనారిటీ రెసిడెన్సీల్ కళాశాల స్కూల్ విద్యార్థులు ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో దివ్య ఖురాన్ పఠించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సన్మానం చేసి అభినందనలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శంకర్ సెట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తయార్ అలీ మైనొద్దీన్ సుబ్బుర్ మొయిన్ అబ్దుల్లా రషీద్ యూసఫ్ కళాశాల హెడమాస్టర్ ఖాదర్ ఆధ్యాపక బృందం సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి పందరి రెడ్డి మాజీ ఎంపీపీ జీవుల నాయక్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.రాజు జానీ పటేల్ నవాబ్ తదితరులు పాల్గొన్నారు

# మై హోమ్ అంకుర కాలనీ అధ్యక్షునిగా శ్రీధర్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంకుర విల్లాస్ ఓనర్స్ మెయింటెనెన్స్ కోఆపరేట్ సొసైటీ అధ్యక్షునిగా గోరంటి సుధాకర్ ఉపాధ్యక్షుడిగా దినేష్ వాకిటి ప్రధాన కార్యదర్శిగా గణేష్ వల్లపు రెడ్డి సంయుక్త కార్యదర్శిగా మల్లేపల్లి రఘురాం రెడ్డి కోశాధికారిగా ఆదిత్య రాజ్యం సంయుక్త కార్యదర్శిగా కుక్కలూరు రాధిక డైరెక్టర్ గా మల్లేపల్లి రవీందర్ రెడ్డి యలమర్తి సన్నాసి కార్తీక్ ఉషారాణి అంకినీలను ఎన్నుకున్నారు

# 1,000 మందితో కాంగ్రెస్'లో చేరిన బొల్లారం కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

- నమ్ముకున్న కార్యకర్తలు, ప్రజల కోసమే పార్టీ మారుతున్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి
- బొల్లారం అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ'లో పని చేస్తా





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి తన అనుచర గణంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మంగళవారం కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అనుచరులతో కలిసి ర్యాలీగా బయలుదేరి వెళ్లి బొల్లారం మున్సిపల్ పరిధిలో ఉన్న మాజీ ఎం.పీ.పీ వి.ప్రతాప్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దాదాపు 1,000 మంది కార్యకర్తలు,అభిమానులు, పలువురు కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, పటాన్చెరువు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ వి.చంద్రారెడ్డిని ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాయకులు వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ... 2014 నుంచి బీఆర్ఎస్ పార్టీలో ఒక కార్యకర్తగా, నాయకుడిగా ప్రజా సేవ చేస్తున్న తనకు పార్టీ ఏనాడు అండగా నిలవలేదని వాపోయారు. అటు అభివృద్ధి విషయంలోనూ ఇటు నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయడంలోనూ పార్టీ తనకు తీవ్ర నష్టాన్ని కలుగజేసింది అన్నారు.జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు కూడా తనను పట్టించుకోలేదని వాపోయారు.విలువలతో కూడిన రాజకీయాలు చేసే తనకు పార్టీలో సముచిత స్థానం లభించకపోవడంతో తాను పార్టీ మారేందుకు సిద్ధమయ్యానని స్పష్టం చేశారు. ప్రజలకు న్యాయం చేస్తూ అభివృద్ధికి దోహదపడే కాంగ్రెస్ పార్టీలో ఇక ముందుకు వెళ్తానన్నారు. బొల్లారం అభివృద్ధి కోసమే తాను పార్టీ మారుతున్నట్లు స్పష్టం చేశారు. తనని నమ్ముకున్న ప్రజలకు కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని చంద్రారెడ్డి తెలిపారు. తన వెంట నడిచి వచ్చిన కౌన్సిలర్లకు, నాయకులకు, కార్యకర్తలకు చంద్రారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంతి రెడ్డి గారి అనిల్ రెడ్డి, కౌన్సిలర్లు పుల్లగుర్ల సంతోష లక్ష్మారెడ్డి,నిహారిక, జయమ్మ, గోపాలమ్మ, రాధా, చంద్రయ్య, కోప్షన్ సభ్యులు మునీర్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. జైపాల్ రెడ్డి, స్థానిక మున్సిపల్ నాయకులు లక్ష్మారెడ్డి , సంపత్ రెడ్డి, యాది రెడ్డి, శ్రీధర్ రెడ్డి,వి. వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎం.పీ.టీ.సీ కృష్ణం రాజు, రాజ్ గోపాల్, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, దిననాథ్, నరేందర్, శ్రీను, లక్కన్, శ్రీకాంత్ రెడ్డి, కుమార్, సత్యనారాయణ, శంకర్, ఇమ్రాన్, బషీర్, పాస్టర్లు, ఆటో యూనియన్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను... తొలిగించడం హర్షనీయం

–తహసీల్దారుకు వినతిపత్రమందజేసిన గూడెం గ్రామస్తులు...



బెజ్జంకి, సూర్య న్యూస్: ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను ప్రభుత్వ అధికారులు తొలిగించడం హర్షనీయమని..గూడెం గ్రామ శివారులోని 321 సర్వే నంబర్ యందు అక్రమ నిర్మాణాలను తొలగించిన అధికారులు ప్రభుత్వ అభివృద్ధి పనులకు,అర్హులైన నిరుపేదల ఇళ్ల నిర్మాణాలకు స్థలం కేటాయించాలని.మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఎర్రోల్ల శ్యామ్ కు పలువురు గూడెం గ్రామస్తులు వినతిపత్రమందజేశారు తహసీల్దారుకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.గ్రామస్తుల వినతులను నివేదిక రూపొందించి జిల్లా పరిపాలనాధికారికి అందజేస్తానని..గ్రామంలో నిలిచిన ప్రభుత్వ అభివృద్ధి పనుల జాబితాను గ్రామ ప్రత్యేకాధికారికి అందజేయాలని తహసిల్దార్ శ్యామ్ గ్రామస్తులకు సూచించారు.

**అర్హులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి..**

ప్రభుత్వాధికారులు అక్రమ నిర్మాణాలు తొలిగించడం హర్షనీయమని.గ్రామభివృద్ధి పనులకు,గ్రామంలో ఇళ్లులేని పలు నిరుపేద కుటుంబాలకు.అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా మరికొందరికి ఇళ్ల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి.



# ప్రభుత్వ భూములను కాపాడాలి

- రాజీవ్ పార్క్ అభివృద్ధికి అంచనా ప్రతిపాదనలు తయారు చేయాలి
- వంద శాతం పన్ను వసూళ్లు కావాలి
- ప్లాంటేషన్ పై దృష్టి పెట్టాలి.

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : మున్సిపాలిటీ పరిధిలోగల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి మున్సిపల్ అధికారులతో మున్సిపాలిటీలో చేపట్టిన పనుల పురోగతి, మున్సిపాలిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోగల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆయా ప్రభుత్వ భూములు అక్రమణలు కాకుండా, వాటి చుట్టూ రెండు వరుసలలో మొక్కలు పెట్టాలన్నారు.పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థల వద్ద గల స్థలాలను గుర్తించి ప్లాంటేషన్ చేయాలని సూచించారు. పురపాలికలోని అన్ని ప్రధాన రహదారులకు ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని, 6 ఫీట్ల మొక్కలు నాటాలని సూచించారు.స్థానిక రాజీవ్ పార్క్ అభివృద్ధికి అంచనా ప్రతిపాదనలు తయారు చేయాలని కమిషనర్ కు ఆదేశించారు. వంద శాతం పన్ను వసూళ్లు కావాలని సూచించారు.మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన ఆయా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా మంజూరైన ఆయా పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న నాలుగు టాక్టర్లను సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వివరాలలోకి వెళితే మంగళవారం రోజు తెల్లవారుజామున మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వల్లంపట్ల గ్రామ శివారులో మూడు ఇసుక ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బందితో కలిసి వెళ్లి పట్టుకొని మద్దూరు పోలీసులకు అప్పగించినారు. తిరిగి వచ్చే సమయంలో రాజగోపాలపేట గ్రామ శివారులో ఒక ట్రాక్టర్లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని రాజగోపాలపేట పోలీసులకు అప్పగించినారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రతిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.



# రహదారి నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి

: అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి నిబంధనలను పాటించాలని అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేటలో రహదారి నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తమ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని సూచించారు.. మద్యం సేవించి వాహనాలు నడపరాదని.. వాహనాలకు సంబంధించిన సరైన ధృవపత్రాలు తప్పనిసరిగా ఉండాలని ఆమె పేర్కొన్నారు.. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని... కార్లు ఇతర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టును ధరించాలని ఆమె సూచించారు, .. ఎట్టి పరిస్థితుల్లోనూ రాంగ్ రూట్లో ప్రయాణం చేయవద్దని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పేట ఎస్సై బాలరాజ్ ఎ ఎస్ఐ సునీత పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు...

# తిరుమలాపూర్ శివారులో ప్రభుత్వ భూములను సర్వే చేసిన అధికారులు..



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరం పేట పట్టణ తిరుమలాపూర్ శివారులోని సర్వేనెంబర్ 1.. 258. లలో ప్రభుత్వ భూములను తుఫాన్ డివిజన్ డి ఐ ఇ శేఖర్ వర్మ.. సర్వే నగరాన్ని ఇతర అధికారులు మంగళవారం సర్వే చేపట్టారు.. సర్వే నెంబర్ 1 లో ప్రభుత్వ భూమి స్థలాలలో హద్దులను గుర్తించి .. 258 లో కూడా హద్దులను గుర్తించి పూర్తి సర్వే చేస్తామన్నారు.. అనంతరం నివేదికను జిల్లా సంబంధిత అధికారులకు అందజేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో పేట ఆర్ఐ శరణప్ప.. తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాలను సందర్శించిన ప్రత్యేక అధికారులు



ఝరాసంగం,మేజర్ న్యూస్:ఝరాసంగం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రత్యేక అధికారులు సంబంధిత గ్రామాలను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. చిలేపల్లి, పోట్ పల్లి,చిలేపల్లి తండా, చిలికేపల్లి, తుమన్ పల్లి, కప్పాడ్ తతదితర గ్రామాలకు చెందిన ప్రత్యేక అధికారులు మంగళవారం సంబంధిత గ్రామాలను సందర్శించారు. పొట్టిపల్లి,చిలేపల్లి, చిలేపల్లి తండా గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారి సృజన్ ఆయా గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన నర్సరీలను ఆయన పరిశీలించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మొక్కలు ఎండిపోకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ వేయాలన్నారు.అదే విధంగా మండల పరిధిలోని తుమ్మన్ పల్లి, కప్పాడ్ గ్రామాలను కూడా ప్రత్యేక అధికారి సునీల్ దత్ సందర్శించి గ్రామ సభ ఏర్పాటు చేశారు.ఝరా సంగం తహసిల్దార్, ప్రత్యేక అధికారి సంజీవరావ్ చిలికేపల్లి గ్రామాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఇక్కడికి ప్రత్యేక అధికారిగా వచ్చినందున తాసిల్దార్ సంజీవరావును పలువురు ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, తిరుపతి ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పింఛను కోసం వికలాంగులు, వృద్ధులను ఆదుకోవాలని

కలెక్టర్‌కి విజ్ఞప్తి కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:పింఛన్ కోసం వికలాంగులు, వృద్ధులు తీరని అవస్థలు పడుతున్నారని బొల్లారం బీఆర్ఎస్ నాయకులు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు.సోమవారం వృద్ధులు, వికలాంగులు పోస్ట్ ఆఫీస్ దగ్గర నిల్చోని నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనకి ఆనంద్ కృష్ణారెడ్డి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 5:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పెన్షన్ కోసం పడికాపులు కాస్తున్నారని దీనిపై పెన్షన్ వృద్ధుల అకౌంట్లో



పెన్షన్ డబ్బులు పడేటట్లు చేయాలని కలెక్టర్ కి మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు.

# ఖబర్దార్ బాల్క సుమన్...

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్కా సుమన్ మానుకోవాలని జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ అన్నారు. నిప్రవర్తన మానుకోకపోతే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హాగ్రృహానికి గురి అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. : ఖబర్దార్ బాల్క సుమన్ నీ స్థాయిమాట్లాడు. సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత నీకు ఉందా నువ్వు కెసిఆర్ చెప్పులు మోసే బానిసవు కెసిఆర్ మోచేతుల నీళ్లు తాగే నువ్వు. తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పులతో కొడితే తట్టుకోగలవా ఆలోచించు బాల్క సుమన్ సీఎం రేవంత్ రెడ్డికి వెంటనే క్షమాపణ చెప్పిలని అన్నారు. తెలంగాణలో నువ్వెక్కడ కనిపించిన చెప్పులతో తగిన బుద్ధి చెబుతాం కెసిఆర్ ఎంగిలి మెతుకులకు ఆశపడి కుక్కల మొరిగే నువ్వు సీఎం రేవంత్ గురించి మాట్లాడే స్థాయ నీది. అని విమర్శించిన్నారు. దుబ్బాక సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదనంతరం స్థానిక దుబ్బాక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షుడు నర్మేట ఏసు రెడ్డి, దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి, దుబ్బాక మండల ఉపాధ్యక్షుడు కడుదూరి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్ట కిషన్ రెడ్డి, దుబ్బాక మండల జనరల్ సెక్రటరీ అనంతుల రాజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8న స్వర్గీయ ఎన్ టి రామారావు విగ్రహావిష్కరణ చేయడం జరుగుతుందని..

## టి టి డి పి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆకుల రాములు..

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: ఈ నెల8న దుబ్బాక మున్సిపల్ పట్టణ కేంద్రంలో ని బస్టాండ్ సెంటర్ లో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలంగాణా తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి అకుల రాములు తెలిపారు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కరపత్రం విడుదల చేశారు. ఇట్టి కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలన్నారు గురువారం రోజున ఉదయం 10:30.నిమిషలకు దుబ్బాక బస్టాండ్ ఆవరణలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహ అవిష్కరణ ప్రారంభోత్సవానికి రాజకీయ పార్టీలకు అతీతంగా నందమూరి తారకరామారావు అభిమానులు విగ్రహ ఆవిష్కరణ ప్రారంభోత్సవానికి అధికసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహనీయులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు కరపత్రం దుబ్బాక పట్టణంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ దుబ్బాక మున్సిపల్ అద్యక్షులు ర్యాకం రవీందర్. దుబ్బాక మండలం అద్యక్షులు రాగుల శంకర్ గౌడ్.పెంబర్తి బాస్కర్ సిద్దిపేట జిల్లా బిసి సెల్ అద్యక్షులు. జిడిపల్లి లింగం జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు పాల్గొన్నారు.

# సింగరాయ జాతర బందోబస్త్ ఏర్పాట్ల పరిశీలన

## - హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్



కోహెడ సూర్య మేజర్ న్యూస్: మండలంలోని తంగళ్లపల్లి-కూరెళ్ల గ్రామాల మధ్య గల శ్రీ ప్రతాప సింగరాయ లక్ష్మి నరసింహస్వామి జాతర,ఈ నెల 9న జరుగుతున్నందున బందోబస్త్ ఏర్పాట్లను ఈరోజు హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్ ,కోహెడ ఎస్సై తిరుపతి లు కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా టెంపుల్ పరిసరాలు ,క్యూ లైన్ల ఏర్పాట్లు ,పార్కింగ్ ప్రదేశాలు,జాతరకు వెళ్లే దారులు,స్నాన ఘట్టాలు,వాగు ఏరియా మొదలగునవి పరిశీలించి,తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు.ఇతర డిపార్ట్మెంట్స్ తో కలిసి,ప్రజల సహకారంతో జాతర ప్రశాంతంగా జరిగేలా తగు భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల జోలికొస్తే ఖబర్దార్..

- ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు.
- ఆక్రమణలు జరిగితే చర్యలు తప్పవు..
- సంగారెడ్డి ఎమ్మార్వో ఫరీనా ఫేక్..



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి మండలానికి సంబంధించిన పట్టణానికి సంబంధించిన ప్రభుత్వ భూములు ఎవరైనా నరే ఆక్రమిస్తే చర్యలు తప్పవని మంగళవారం నాడు తాసిల్దార్ ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో గల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అయా ప్రభుత్వ భూములు అక్రమణలు కాకుండా, వాటి చుట్టూ రెండు వరుసలలో మొక్కలు పెడతామన్నారు.. మండలంలో హనుమాన్ నగర్ పసల్వాది తండాలలో అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తే కృత్రిమంగా ఇసుక తయారు చేసే వారికి హెచ్చరిక చేశారు. ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని. ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్ట రాదని అమాయకులు మోసపోవద్దని సూచించారు. తక్కువ ధరకు వస్తుందని తీసుకుంటే మీరే నష్టపోతారు. కాబట్టి ప్లాట్లు కొనేవారు ఆలోచించి పట్టా భూమ్యా ప్రభుత్వ భూమి అని చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో పర్యటించనున్న ఉద్యోగుల బృందం



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఎంసిఆర్ హెచ్ఆర్ డి నుండి కేంద్ర ప్రభుత్వ సెక్టోరియల్ లెవల్-డి 15మంది ఉద్యోగుల బృందం జిల్లాలో పర్యటించనున్న నేపద్యంలో మంగళవారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలో ని మిని కాన్ఫరెన్స్ హల్ లో కేంద్ర ప్రభుత్వ సెక్టోరియల్ లెవల్-డి 15మంది ఉద్యోగుల బృందం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గరిమా అగ్రవాల్ ను మర్యాద పూర్వకంగా కలిసి జిల్లాలో వారి టూర్ షెడ్యూల్ ను తెలిపారు.




జిల్లాలో అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు ప్రక్రియ గూర్చి నేరుగా ప్రజల వద్దనుండి తెలుసుకుని వారి అభిప్రాయాలను డాక్యుమెంట్ రూపంలో నిక్షిప్తం చేయడం జరుగుతుందని బృంద సభ్యులు కలెక్టర్ కి తెలిపారు. ఈ సంద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వందకు వంద శాతం అమలు చేస్తున్నామని, జిల్లాలో స్వేచ్ఛగా కావలసిన అన్ని వివరాలు అధికారులు దగ్గరుండి వివరిస్తారని అన్నారు. షెడ్యూల్ ప్రకారం జిల్లాలో గ్రామలు, మున్సిపాలిటీ లలో పర్యటించాలని సూచించారు. ఇటీవలే నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం రాష్ట్రంలోనే ఈ జిల్లాలో విజయవంతంగా చేసినందుకు కేంద్ర మంత్రికి అభినందనలు తెలిపిన విషయం గుర్తు చేశారు. జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో అమలవుతున్న పథకాలను గుర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమేష్, డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్యా తో పాటు పలువురు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యకు చిరునామా శ్రీ చైతన్య సిబిఎస్ పాఠశాల

## - పటాన్ చెరు ఎంఈఓ పి.పి రాథోడ్





పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పటాన్ చెరు పట్టణం లోని శ్రీ చైతన్య సిబిఎస్ పాఠశాలలో డైరెక్టర్ కే.నరసింహ ఆధ్వర్యంలో శనివారం రాత్రి వార్షికోత్సవ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్ చెరు ఎంఈఓ పి.పి రాథోడ్, మాజీ కార్పొరేటర్ సపనదేవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాణ్యమైన విద్యకు చిరునామా శ్రీ చైతన్య సిబిఎస్ పాఠశాల అని కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తూ, వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణను కూడా ఎలా ఉండాలో నేర్పుతున్నారని అన్నారు. విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా శ్రీ చైతన్య పాఠశాల డైరెక్టర్ కే.నరసింహ విజయలక్ష్మి మాట్లాడుతూ... విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యాలు పెంచడానికి పాఠశాలలో చేపడుతున్నటువంటి కార్యక్రమాల గురించి వివరించారు. అందులో ముఖ్యంగా పాఠశాల ఏర్పాటు 1992 నుంచి ప్రారంభించబడిందని, 32 సంవత్సరాలు పాఠశాల ప్రారంభించబడిందని అన్నారు. ఎంతోమంది విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకొని ఈ పాఠశాల నుంచి వెళ్లారని చెప్పారు. ఈ ఏడాది సిబిఎస్ పాఠశాలలో అకాడమిక్ ఇంచార్జిగా శ్రీరామ్ నివాస్ రాము ని నియమించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా తరగతి గదిలో డిజిటలేషన్ ప్యానెల్ బోర్డును ఏర్పాటు చేశామన్నారు. ప్రతి మూడు రోజులకు ఒకసారి యోగా డే కార్యక్రమాన్ని అంజిరెడ్డి చే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య సిబిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో వరుస దొంగతనాలు

– ఒకే రాత్రి మెయిన్ రోడ్డుపై నాలుగు షాపుల్లో చోరీలు– భయాందోళన చెందుతున్న వ్యాపారులు , ప్రజలు – పోలీసులకు సవాల్ గా మారిన దొంగలు. రాత్రి సమయంలో పోలీసులు పెట్రోలింగ్ సరిగా చేయనందున వరుస దొంగతనాలు జరుగుతున్నట్లు భయాందోళన చెందుతున్న వ్యాపారులు

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలో దొంగతనాలు జోరుగా జరుగుతున్నాయి. గత మూడు నెలల నుండి దుండగులు ఏకంగా మెయిన్ రోడ్డు పైన దుకాణాలలో దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ గా మారారు. పోలీసులు దొంగతనాలపై కేసులు నమోదు చేసుకోవడమే తప్ప దొంగలను పట్టుకోవడంలో తగిన శ్రద్ధను చూపకపోవడం వలన దొంగతనాలు జోరుగా సాగుతున్నట్లు ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. సోమవారం రాత్రి మెయిన్ రోడ్డు పక్కన ఉన్న నాలుగు దుకాణాలలో గుర్తుతెలియని దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడ్డారు. షట్టర్ల ను పెకిలించి లోపలకు ప్రవేశించి నగదును వెండి సామగ్రిని ఎత్తుకొని పోయారు. మణికంఠ స్టీల్ సిమెంట్ షాపులో పైకప్పు రేగులను ఊడదీసుకుని లోపలకు ప్రవేశించి టేబుల్ డ్రా లో ఉన్న 14వేల నగదుతో పాటు కుమారు 25 తులాల వెండి నాణేలు, విగ్రహాలను దోచుకున్నారు. అక్కడి నుండి పక్కనే ఉన్న శ్రీ నటరాజ్ ట్రేడర్స్ షట్టర్ ను ఇనుప రాడ్లతో పెకిలించి లోపలకు ప్రవేశించి 8వేల నగదును సిసి కెమెరాలకు సంబంధించిన డివిఆర్ బాక్స్ ను ఎత్తుకెళ్లారు. భాగ్యలక్ష్మి సిమెంట్ షాపులో నుంచి 20 వేలు నగదును, పాత ఇనుప సామాన్ల దుకాణంలో విలువైన వస్తువులను ఎత్తుకొని పోయారు. చోరీకి గురైన దుకాణాలలో తూప్రాన్ సీఐ కృష్ణ, ఎస్సై శివానందం సందర్శించి దొంగతనాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. క్లూస్ టీమ్ బృందం కూడా విచారణ చేపట్టింది. చోరీలు జరిగిన దుకాణాలలో ఆధారాలను సేకరించారు. తూప్రాన్ పట్టణంలో గత కొంతకాలంగా గుర్తు తెలియని దొంగలు దొంగతనాలకు పాల్పడుతూ పట్టణ ప్రజలకు వ్యాపారులకు నిద్ర లేకుండా చేస్తున్నారు. దుకాణాలలో నివాస గృహాలలో జరుగుతున్న దొంగతనాలతో పాటు ఇండ్ల ముందు దుకాణాల ముందు పార్కింగ్ చేసి ఉన్న మోటార్ సైకిల్ అంగట్లో సెల్ ఫోన్లు ఎత్తుకెళ్తున్న సంఘటనలు ఈ మధ్యకాలంలో విపరీతంగా జరుగుతున్నాయి. చోరీలతో వ్యాపారులు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. గత 20 రోజుల క్రితమే ఒక సిమెంట్ షాపులో దొంగలు చూడబడి తొమ్మిది లక్షల నగదును దోచుకెళ్లారు. అంతకుముందు కిందివాడకట్టులో వరుసగా మూడు ఇండ్లలో దొంగతనాలు జరిగాయి. మూడు నెలల కాలంలో ఐదారు మోటార్ సైకిళ్ల దొంగతనాలు జరిగాయి. ప్రతి మంగళవారం జరిగే అంగట్లో సెల్ ఫోన్లు దొంగతనాలు జరుగుతున్నాయి. పోలీసులు రాత్రి సమయాలలో గస్తీ తిరుగుతున్న మరోవైపు దొంగలు వరుస దొంగతనాలు చేస్తూ పోలీసులకు సవాలు విసురుతున్నారు. తూప్రాన్ పట్టణంలో విపరీతంగా జరుగుతున్న దొంగతనాలను అరికట్టడంలో పోలీసులు సరిగా పనిచేయడం లేదని విమర్శలు వస్తున్నాయి చోరీలను అరికట్టి ప్రజల ఆస్తులను కాపాడి భద్రత కల్పించాలని పట్టణ ప్రజలు వ్యాపారులు కోరుతున్నారు.

# జోగిపేట సిఐగా అనిల్ కుమార్

## హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



ఆందోల్ మేజర్ న్యూస్ : జోగిపేట సిఐ గా అనిల్ కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో జోగిపేటలో విధులు నిర్వహించిన నాగరాజ్ బదిలీ కావడంతో ప్రభుత్వం జోగిపేట సిఐగా అనిల్ కుమార్ కు బాధ్యతలు అప్పగించింది. ఇదిలా ఉండగా జోగిపేట పట్టణంలో గతంలో జోగిపేట ఎస్సైగా అనిల్ కుమార్ చేసిన సేవలు మరువలేని చెప్పవచ్చు. ఆయన జోగిపేట సిఐగా బాధ్యతలు చేపట్టిన విషయం స్థానిక ప్రజలకు తెలిసిన వెంటనే, సర్కిల్ కార్యాలయానికి క్యూ కట్టారు ప్రజలు. ఆయన రావడంతో జోగిపేట పట్టణంలో శాంతిభద్రతలు, లా అండ్ ఆర్డర్ కరెక్టుగా ఉంటుందని, పోకిరి, రౌడీలకు గుండెల్లో గుబులు మొదలైందని స్థానిక ప్రజలు అంటున్నారు. ఆయన రాకతో సర్కిల్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తెల్లాపూర్ వాసులు



రామచంద్రపురం మేడ్చల్ న్యూస్ : తెల్లాపూర్ మున్సిపాలిటీ లోని బీఆర్ఎస్, బీఎస్పి పార్టీల నుండి ఆంజనేయులు, ఎల్లయ్య, హనుమంత్ రావు, అఖిల్ వారి బృందంతో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీ లో చేరారు.



# మంచినీటి సరఫరాను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







రామచంద్రాపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ(ఈ.ఎస్.ఐ మరియు భేల్ కంపెనీ వెనుకాల సైట్) మరియు ఏచ్.ఐ.జి(మధావ నగర్) కాలనీ లల్లో నూతనంగా ఏర్పాటు చేసిన మంజీర మంచినీటి సరఫరా ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ,కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ లో మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి స్వచ్ఛమైన మంచి నీరు అందించడమే తమ ధ్యేయం అన్నారు. మ్యాక్ సొసైటీ కాలనీ మరియు ఏచ్ .ఐ.జి లలో బోర్వెల్ మరియు మంజీరా నీటి ఒకే పైపు లైన్ ఉండడం తో నీరు కలుషితం అవుతుండగా ఇక నుంచి మంజీరా నీటి కి వేరే పైపు లైన్ వేయటం తో స్వచమైన నీరు అందుతాయి అని కార్పొరేటర్ తెలిపారు.డివిజన్ లో పూర్తి స్థాయిలో మంచినీటిని అందిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు.మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు సహకారంతో పనులు పూర్తి అయి మంచి నీటి ని అందియడం జరిగింది అని అన్నారు .అనంతరం ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ మెడికల్ టీమ్ ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి .వారు బి.పి, షుగర్,కంటి,దంత,ఈ.సి.జి,ఎక్స్ రే తదితర పరీక్షలు చేయడం జరుగుతుంది అన్నారు.దీనిని డివిజన్ వాసులు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ సొసైటీ డైరెక్టర్లు,బి.అర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

దుబ్బాక / సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో దుబ్బాక ట్రస్మా సౌజన్యంతో మున్సిపాలిటీ పరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్ దుంపలపల్లి లో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం రోజు పరీక్ష సామాగ్రి పరీక్ష అట్ట ఎస్ ఐ ఏ పబ్లికేషన్ పుస్తకాలు ఇవ్వడం జరిగిందనీ సామాజిక సమరసత జిల్లా అధ్యక్షులు డాక్టర్ అరవింద్ , జిల్లా కన్వీనర్ మాలే రమేష్, ట్రస్మా దుబ్బాక మండల అధ్యక్షులు రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభుదాస్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులకు 10 గ్రేడ్ సాధించి మంచి పేరు తేవాలని మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులకు సూచించారు .



# పరిపాలనాధికారికి వినతి పత్రమందజేత

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గూడెం గ్రామ శివారులోని సర్వే నంబర్ 321 యందు అక్రమ నిర్మాణాలను తొలగించి స్వాధీనం చేసుకున్న భూమిలో అధికారులు గ్రామంలోని ఇళ్ల స్థలాలులేని నిరుపేదలకు కేటాయించాలని పరిపాలనాధికారికి వినతిపత్రమందజేసినట్లు మాజీ సర్పంచ్ హన్మండ్ల లక్ష్మారెడ్డి మంగళవారం తెలిపారు.పరిపాలనాధికారి స్పందించి ఆర్డీఓ అధికారికి అందజేయాలని సూచించడంతో హుస్నాబాద్ లోని ఆర్డీఓ కార్యాలయంలో సిబ్బందికి అందజేశామని..ప్రభుత్వాధికారులు ప్రత్యేక చోరవ చూపి నిరుపేదలకు న్యాయం చేయాలని లక్ష్మారెడ్డి కోరారు.కార్యక్రమంలో యాలాల పర్శురాములు,బోనాల రమేష్,మంకాల బాబు,హన్మాండ్ల తిరుపతి రెడ్డి,గూడెల్లి కొమురయ్య,నూనె రవి,మాంకాల నగేష్,మాంకాల శ్రీను పాల్గొన్నారు.

### గుర్తు తెలియని మృతదేహం
# కేసును ఛేదించిన పోలీసులు





రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండలంలో సిరూర్ గ్రామ శివారులో గల మంజీర నదిలో రెండు రోజులక్రితం గుర్తుతెలియని మృతదేహం లభ్యం అవడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ కెమెరా ల ఆధారంగా,సాకేతికతో మంగళవారం నాడు కేసును ఛేదించడం జరిగింది, ఈ సందర్భంగా జహీరాబాద్ సీఐ నోముల వెంకటేష్ వివరాలను వెల్లడిస్తు మృతురాలు పేరు దర్జీ మల్లేశ్వరి వయసు 42సం,,లు సంగారెడ్డి దగ్గర పసల్ వాది గ్రామమని, మృతురాలికి గత ఐదు సంవత్సరాల నుండి మతిస్థిమితం సరిగ్గా లేకపోవడం,పిడ్స్ వచ్చేదని ఇంట్లో భర్త,కొడుకులను,చిన్న పిల్లలను అందరిని కొరకడం,కొట్టడం, తిట్టడం చేస్తుండేదని కుటుంబ సభ్యులు చాలా ఖర్చు చేసి పలు దవాఖానలలో చికిత్స అందించినప్పటికి రోగం నయం కాకపోవడంతో విసుగుచెంది జనవరి 28వ తేదీన ఇంచుమించుగా రాత్రి 11గంటల సమయంలో మల్లేశ్వరి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అమె భర్త సత్యనారాయణ, పెద్దకొడుకు ప్రవీణ్ ఆమెను తాడుతో గొంతుపై గట్టిగా బిగించి చంపి,రగ్గులో మృతదేహాన్ని చుట్టుకుని,పెద్ద రాయిని పెట్టి అదే రాత్రి వారి కారులో జోగిపేట,వట్పల్లి మీదుగా సిరూర్ మంజీర నదిలో పడేసి రాయికోడ్ చౌరస్తా మీదుగా వారి స్వగ్రామానికి వెళ్లి,జనవరి 29,30తేదీలలో ఏమి తెలియనట్టు ఉండి 31వతేది సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేశారని,అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి మంగళవారం మృతురాలి భర్త సత్యనారాయణను,పెద్దకొడుకు ప్రవీణ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించడం జరిగిందని సీఐ ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

### హుస్నాబాద్ ఏసిపి సతీష్ వాసాల



హుస్నాబాద్/ సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈ-చలాన్ పెండింగ్ వున్న వాహనదారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన భారీరాయితీని సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ ఏసిపి సతీష్ వాసాల మంగళ వారం రోజున ఒక పత్రికా ప్రకటన లో తెలిపారు.హుస్నాబాద్ సబ్ డివిజన్ లోని హుస్నాబాద్, చేర్యాల సర్కిల్ పరిధిలో ఈ-చాలన్ డబ్బులు పెండింగ్ ఉన్న వాహనదారులు ఆన్ లైన్ ద్వారానే పెండింగ్ చలాన్ డబ్బులు చెల్లించాలనీ అన్నారు. ఆన్లైన్ అనగా ఫోన్ పే - పే టీం ఏం - గూగుల్ పే వంటి సేవలు ఉపయోగించుకోవచ్చు.లేదా మీ సేవ ఈ సేవ లో చెలించవచ్చునని తెలిపారు. ఈ నెల15 వరుకు ట్రాఫిక్ చాలన్ లకు రాయితీ వర్తిస్తుందనీ అన్నారు. ద్విచక్ర వాహనలకు 80% శాతం రాయితీ, అర్టీసీ బస్సులు అటోలకు, తోపుడు బండ్లపై 90% శాతం రాయితీ,నాలుగు చక్రాల వాహనాలకు, లారీలకు, భారీ వాహనాలకు 60% శాతం రాయితీ వర్తిస్తుందని అన్నారు. చెల్లింపులు అన్ని ఆన్ లైన్ ద్వారా చేసుకోవాలనీ, ‚ఈజిజీజూజూజీని.బిబిఇనీజూతిఖ్మ్.ఐనీల.తినితెలంగాణ ఈ చాలన్ వెబ్ సైట్ లో పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునని చెప్పారు. ఈ-చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులు ఈ నెల 15 వరకు డిస్కౌంట్ చలానాల చెల్లింపునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందనీ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, వాహనాలపై ఎలాంటి జరిమానా లేకుండా చూసుకోవాలని సూచించారు...ఫిబ్రవరి,15 తర్వాత స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఈ-చాలన్ పెండింగ్ వాహనదారులను గుర్తించి పెండింగ్ ఉన్న మొత్తం డబ్బులను కట్టించడం జరుగుతుందని తెలిపారు.

# 11న రాష్ట్రస్థాయి సూర్య నమస్కార్ పోటీలు



సిద్దిపేట ప్రతినిధి. మేజర్ న్యూస్ : యోగాసనాలు ఆరోగ్య దీపికలు రథసప్తమి పురస్కరించుకొని వ్యాస మహర్షి యోగా సొసైటీ , సిద్దిపేట యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ సహకారంతో ఈనెల 11న జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాల మైదానంలో రాష్ట్రస్థాయి సూర్య నమస్కార పోటీలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ప్రకటించారు .ఈ మేరకు సిద్దిపేట ప్రెస్ క్లబ్లో మంగళవారం వాల్ పోస్టర్లను సిద్దిపేట జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాశీనాథ్ అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ మానసిక , శారీరక ఆరోగ్యానికి యోగాసనాలు తోడ్పడుతాయని చెప్పారు. ఇందులో భాగంగా సూర్య నమస్కార పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సిద్దిపేట జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు రంగాచారి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలబడడానికి ఇలాంటి పోటీలు మరింత దోహదం చేస్తాయని చెప్పారు. పోటీల నిర్వాహక ప్రతినిధులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి , తోట అశోక్ , యోగా శిక్షకులు తోట సతీష్ , సంధ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి యోగ సాధకులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. విజేతలకు నగదు బహుమతుల తో పాటు జ్ఞాపికలను అందజేస్తామని చెప్పారు. ఏడు సంవత్సరాల పైబడిన వారు పోటీలో పాల్గొనవచ్చునని చెప్పారు .పురుషులకు , మహిళలకు వేరువేరుగా పోటీలు ఉంటాయని చెప్పారు .పోటీల్లో పాల్గొనే వారందరికీ సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మొదటి బహుమతి 5000 రెండవ బహుమతి 3000 మూడో బహుమతి 2000 రూపాయలు తో పాటు 7. కన్సిలేషన్ బహుమతులు ఇవ్వబడుతాయని తెలిపారు. యోగాభ్యాసకులు భారీ సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కోరారు. వివరాలకు 9676305949, 9000190589నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యాస మహర్షి యోగా సొసైటీ ఛైర్మన్ డా. అరవింద్ కుమార్ , సిరి చైల్డ్రన్స్ హాస్పిటల్ డా. సాయిరాం, ప్రోగ్రాం కన్వీనర్ చిప్ప ప్రభాకర్ తపస్ జిల్లా అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, ప్రభుత్వ బాలికల ప్రధానోపాధ్యాయులు మనోహర్, నాయకులు,ఎల్లం యాదవ్ ఎస్ జీ ఎఫ్ జిల్లా కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, పి ఈ టీ ఏ , టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, పతంజలి యోగ పట్టణ అధ్యక్షులు శివ్వా శ్రీనివాస్, యోగా సభ్యులు, వజ్ర ఫౌండేషన్ రాజు, రాజ్ కుమార్, శ్రీనివాస్, వేణు, సంతోష్, వాసవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి. ; ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని జిల్లా ప్రజల వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలియజేశారు. మంగళవారం కలెక్టర్ చాంబర్లో జిల్లా అధికారుల తో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని గురించి పట్టణాలలో , మండలంలో స్వయం సహాయక బృందాలు, పట్టణాభివృద్ధి సంస్థ రిసోర్స్ పెర్సన్స్



ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలనీ అధికారులను ఆదేశించారు . చేతివృత్తుల వారి సంఖ్య గణనీయంగా ఉన్నదని, కమ్మరి కుమ్మరి ,వడ్రంగి ,మంగలి ,చాకలి, వడ్డెర ,అవసలి ,కంసాలి ,కులవృత్తుల వంశ పారపర్యం గా కొనసాగిస్తున్న వారందరినీ విశ్వకర్మలు గా పిలుస్తున్నామని , ఈ క్రమంలో 18 కులవృత్తుల వారి జీవితాల్లో వెలుగు నింపడమే ఈ పథకం యొక్క ఉద్దేశం అని అన్నారు.ప్రధానమంత్రి విశ్వకర్మ ఓ సరికొత్త పథకమని దీని ప్రారంభించడంలో ముఖ్య ఉద్దేశం చేతివృత్తుల వారందరినీ కళా నైపుణ్యం కాలానుగుణంగా వారి ఉత్పత్తులు వాటి ప్రత్యేకతలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని అన్నారు . స్వయం ఉపాధిగా తమ తమ వృత్తిలో చేతి పనిముట్లు ఉపయోగిస్తూ జీవించే వడ్రంగి పనులవారు ,ఇనుప పనిముట్లు చేసే కమ్మరి ,కంసాలి వారు ,చర్మకార వృత్తిలో ని మోచీలు ,వీధుల్లో తిరుగుతూ తాళాలు ఇతర మరమతులు చేసేవారు, బీట కమ్మరీ, బంగారు, వెండి తయారు చేసే అవసలివారు , కుండలు చేసే కుమ్మరి, బుట్టలల్లే మేదరి వారు, ఇంటి నిర్మాణ పనుల్లో ఉండే ఉప్పరి వారు, పొరకలు, తట్టలు చేసే ఎరుకల వారు ,బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి ,పువ్వులు అల్లే వారు, దర్జీ , చేపలు పట్టే వలలు తయారు చేసేవారు ,మొత్తం 18 కులవృత్తులు ఈ పథకానికి అర్హులు అని తెలియజేశారు.పనిముట్లకు ప్రోత్సాహకం గా 15,000 రూపాయలు అందించడం తో పాటు గుర్తింపు కార్డ్, ధృవీకరణ పత్రం అందజేస్తారని తెలిపారు . మొదటి విడత లక్ష రూపాయల వరకు రుణసదుపాయం గా అందజేస్తారని తిరిగి 18 మాసాలలో చెల్లించాలని ,రెండవ విడత రెండు లక్షల వరకు లోన్ అందజేస్తారని, 36 నెలల్లో తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. పి ఏం స్వనిధి , ముద్ర , పి ఏం ఇ జి పి ద్వారా లోన్ పొంది తిరిగి చెల్లించడం లో విఫలమైన వారికీ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి అనర్హులని తెలిపారు.నైపుణ్యం పెంపు దాల, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహకం వ్యాపార అవకాశాల పెంపుదలకు సంబంధించిన ముఖ్యంశాలు ఉంటాయి.పిఎం విశ్వకర్మ పోర్టల్ లో వివరాలు పొందుపర్చారని తెలిపారు.సాంప్రదాయ కళలకు నైపుణ్యానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిరంతరం సంభవిస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని ,ఆధునిక పద్ధతులతో శిక్షణ 5 రోజులు నుండి ఏడు రోజుల పాటు శిక్షణ అందిస్తారని , శిక్షణ పొందినవారికి రోజుకు 500 స్టైపనీడ్ అందిస్తారని , ప్రాథమిక కళ నైపుణ్య శిక్షణ, ఆధునిక కళ నైపుణ్యం పెంపు కోసం 15 రోజుల పైచిలుకు శిక్షణ ప్రతిరోజు 500 స్టైపనీడ్ ను అందిస్తారని తెలిపారు. శిక్షణ పొందిన వారికీ నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ధృవీకరణ లను అందజేస్తారని అన్నారు.ఆధార్ కార్డు , బ్యాంకు ఖాతా , రేషన్ కార్డు తో , డిజిటల్ సేవా కేంద్రాలలో అన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు . గ్రామపంచాయతీ లేదా మున్సిపల్ వారి వివరాలను ధృవీకరిస్తారు. జిల్లా అమలు కమిటీ ఆమోదముద్ర వేస్తుంది .ఎమ్ ఎస్ ఎం ఈ, ఎం ఎస్ డి ఇ బ్యాంకు, తదితర అధికారులతో కూడిన కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శైలేష్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కృష్ణమూర్తి, డి ఆర్డి ఓ శ్రీనివాస్ ,పిడి మెప్మా ఇందిరా, డి పి ఓ సాయి బాబా ,లేబర్ అధికారి రవీందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీల అభివృద్ధిలో ప్రత్యేక అధికారులు కీలక పాత్ర పోషించాలి

## జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 2 నుండి బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గరిమా అగ్రవాల్, జిల్లా గ్రామిణాబివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్యా, జిల్లా పంచాయతీ అధికారి దేవకి దేవి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రమేష్, మిషన్ భగీరథ ఎస్ఇ శ్రీనివాస్ చారి తో కలిసి ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు గా విధులు నిర్వర్తించే అధికారులు జవాబుదారితనంతో వ్యవహరించాలని, నూతన పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో భాగంగా పారిశుద్ధ్యం, నర్సరీ, త్రాగునీరు, విద్యుద్దీపాలు, మురుగుకాలువలు, అంతర్గత రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గ్రామపంచాయతీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీలలో పిచ్చి మొక్కలను తొలగించాలని, విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మార్కెట్ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి రోజు చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు. ఈ నెల 7 నుండి 14 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 8 గం?ల నుండి ప్రారంభమవుతుందని, ఈ క్రమంలో ప్రత్యేక అధికారులకు వారి పరిధిలోని గ్రామాల సమస్యలపై పూర్తి అవగాహన కలుగుతుందని తెలిపారు. గ్రామాలలో గ్రామసభల నిర్వహణ, విధులు, నిధులు పూర్తి వివరాలు ఉంటాయని, గ్రామాలలో నిర్వహించే కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు, మండల అధికారులు, ప్రతి మండలం నుండి ఒక అధికారి ప్రతి రోజు గ్రామపంచాయతీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామపంచాయతీలలో సంబంధిత అధికారులు సరైన సమాచారం, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదని, విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని ఓవర్‌హెడ్ ట్యాంకులను ప్రతి 10 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని తెలిపారు. ఈ నెల 11, 12 తేదిలను వాటర్స్-డె గా ప్రకటిస్తు రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని మిషన్ భగీరథ ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికి ప్రతి రోజు నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, మారుమూల గ్రామాలకు సైతం శుద్ధజలం అందించే దిశగా కృషి చేయాలని, లీకేజీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని, వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. చిన్న మరమ్మత్తులను సంబంధిత అధికారుల అనుమతితో సంబంధిత నిధుల నుండి పరిష్కరించాలని గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు కార్యచరణ రూపొందించుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికబద్దంగా పనులు చేపట్టాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో పరిష్కారం కాని సమస్యలను గుర్తించి పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించినట్లయితే జిల్లా స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులు మరియు ఉపాధి హమీ పథకం నిర్వహణ వ్యవస్థ గూర్చి ప్రతిది అవగాహన కలిగి ఉండాలనీ, జిల్లా అదనపు కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా 7 నుండి 14 రోజుల పాటు చెయ్యాల్సిన అంశాలను గూర్చి వివరించారు. నేడు ఆయా మండల ఎంపీడీవోలు పంచాయతీ ప్రత్యేక అధికారులు పంచాయతీరాజ్ ఇంజనీర్ మరియు మిషన్ భగీరథ ఏఈ లతో సమావేశం నిర్వహించాలన్నారు.

# జిల్లాలు దాటీ యథేచ్చగా మట్టి అక్రమ రవాణ

## -చోద్యం చూస్తున్న అధికారులు



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని లక్ష్మీపూర్ నుండి కరీంనగర్ జిల్లా కేంద్రానికి రేయింబవళ్లు ఎర్ర మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు రవాణదారులు.మండలంలోని మట్టిని రవాణదారులు యథేచ్ఛగా జిల్లాలు దాటిస్తుండడంతో అధికారుల తీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి.సంబధిత అధికారులు చోద్యం చూడడంతోనే మండలంలోని మట్టి గత కొద్ది రోజులుగా యథేచ్ఛగా తరలిపోతోందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు చోద్యం చూడకుండా చట్టపరమైన సత్వర చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రేషన్ దుకాణాల్లో తనిఖీలు




బెజ్జంకి,సూర్యన్యూస్: మండలంలోని అయా గ్రామాల్లో భినామి పేర్లతో ఎవరైనా రేషన్ దుకాణాలను నిర్వహిస్తున్నారా?అనే ప్రధాన అంశంగా సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించారు.మంగళవారం మండల కేంద్రంతో పాటు చీలాపూర్,రేగులపల్లి, దాచారం గ్రామాల్లోని పలు రేషన్ దుకాణాల్లో జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ అధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.బియ్యం పంపిణీలో సాంకేతిక,తూకాలు,రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరాలో ఎమైనా సమస్యలున్నా యా అనే అంశాలపై ప్రత్యేకంగా వివరాలు సేకరించినట్టు తనూజ తెలిపారు.తనిఖీల్లో పౌరసరఫరాల డీప్యూటీ తహసిల్దార్ ఎండీ.జైనుల్ అభిదీన్, ఆర్ఐ సుహాసిని,అయా గ్రామాల రేషన్ డీలర్లు,పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు, వినియోగదారులు పాల్గొన్నారు.

# యాసంగికి సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయ్

## : జిల్లా వ్యవసాయ అధికారి కె. శివప్రసాద్




జగదేవపూర్,మేజర్ న్యూస్ : యాసంగి సీజన్ కు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఈ యసంగి సీజన్ నుండి యూరియా మరియు ఇతర కాంప్లెక్స్ ఎరువులు సరఫరా చేయటం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ కె .శివ ప్రసాద్ తెలియజేశారు.ఈ సందర్భంగా రైతులకు ఖంఅఖ ద్వారా యూరియాను సరఫరాను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యసంగి సీజన్ కి కావలసిన ఎరువులు సరిపడా ఉన్నాయని జిల్లా కు మొత్తం 45000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని దీనికి గాను ఇప్పటికే 9000 టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయని ఇంకా 27000 టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 29 వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియాను రైతులకు ఎంఆర్పి ధరలకు అందించటం జరుగుతుందని అన్నారు. కావున రైతు సోదరులు ఈ వ్యవసాయ సహకార సంఘాల ద్వారా తమకు కావలసిన ఎరువులను ఎమ్మార్పీ ధరలకే పొందవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా పాక్స్ చైర్మన్ శ్రీ ఆలేటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ రైతులు సకాలంలో కావలసిన ఎరువులను తీసుకుని ఈ వ్యవసాయ సహకార సంఘాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఖలీల్, వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది సత్తిరెడ్డి, మల్లేష్ రైతులు పాల్గొన్నారు

# మోరడ్గ గ్రామ పంచాయతీ పాలక వర్గానికి ఘన సన్మానం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని మోరడ్గ గ్రామ సర్పంచ్ కాదులూరి పార్వతమ్మ పీరయ్య , ఎంపీటీసీ వీణా రాణి మహంకాళి, స్పెషల్ ఆఫీసర్ ఆర్ డబ్ల్యు ఏఈ తాహా, గ్రామ పంచాయతీ పాలక వర్గానికి, మొరట్గా గ్రామ పెద్దలు, ప్రజలు మంగళవారం నాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి, ఘనంగా సన్మానించి వీడుకోలు పలికారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ 5 సంవత్సరాల సర్పంచ్ పదవిని కాదులూరి పార్వతమ్మ పీరయ్య పూర్తి బాధ్యతతో ప్రతి క్షణం గ్రామాభివృద్దే ధ్యేయంగా పని చేశారన్నారు. గడిచిన ఐదేళ్లలో గ్రామం అభివృద్ధి చెందిందని సంతోషం వ్యక్తం చేశారు. సన్మానం పొందిన వారిలో సర్పంచ్ కాదులూరి పార్వతమ్మ పీరయ్య, ఎంపీటీసీ వీణరాని మహంకాళి, ఉప సర్పంచ్ నాగభాయి, పంచాయతీ కార్యదర్శి షాదుల్లా, వార్డ్ మెంబర్ లు శబ్బి, సురేష్, లలితమ్మ, అంజి.సంగమ్మ, అంగన్వాడీ టీచర్ రూప, ఆయా సుందరమ్మ, పంచాయతీ కార్మికులు రవి, నస్రోద్దిన్, లాలయ్యా ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పార్వతమ్మ మాట్లాడుతూ ఐదేళ్లుగా గ్రమ అభివృద్ధి సహకరించిన గ్రామ పెద్దలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పదవి ఉన్న లేకున్నా గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు లక్ష్మణ్ రావు పాటిల్, దొండి రావు, పుట్టి శ్రీను, అంజి, గణపతి, సుభాష్ పాటిల్, గోరక్ రావు, అశోక్, మల్లయ్య, సంగ్రామ్ పటేల్, విఠల్ పటేల్, రాజు, మల్లన్న సౌకరి, చంద్రయ్య, సంతు, శ్రీనివాస్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.